# Fatima Vani

## News Letter
## Diocese of Warangal






Volume: XLXXXVXXVI JANUARY 2024 No. 01


# వరంగల్లు పీఠం



పరిశుద్ధ ఫ్రాన్సిస్
జగద్గురువులు



మహాపూజ్య డా॥ ఉడుమల బాల
ఓరుగల్లు పీఠకాపరి

JUBILEE 2025
సాధారణ జూబిలీ వేడుకలు 2025
PILGRIMS OF HOPE
నిరీక్షణా తీర్థయాత్రికులు

## 2024 - Year of Prayer for Jubilee Year 2025

Let us be united to each other in Prayer.
Let us pray for each other in the Church
and the world, being rooted in faith,
expectant in hope and enlivened in love.





Inauguration of the Preparations for the Ordinary Jubilee 2025 at Fatima Cathedral



Joint Christmas Recollection
at St. Joseph's Seminary, Khammam



CRI Warangal Christmas Meeting at
Millennium School, Muchrela



Laity Pre-Christmas Celebrations at Khammam



Warangal Diocese Seminarian’s Meet, Karunapuram





Banjara Christmas Celebrations at Yesugutta, Mahabubabad

**Kapari Vani…..**

# Jesus Changed the World Forever: from BC to AD

**Change, Everything Changes, except Change?!**



We want to change sometimes other people, some other times the adverse situations, though we know how difficult it is to change even ourselves. Some ambitious people want to change the whole World!! As we enter into another New Year as per the Gregorian Calendar*my New Year wish for you is to study how Jesus changed the world*! Because of Jesus, we shall see how the world was forever changed from B.C. to A. D. It is obvious that year 2023 will be forever placed into the past-Box ofhistory, and we will be having a New Year called 2024. I feel just like a couple of months ago that we had entered the year 2023 and another New Year is upon us! Andit is not mere 2024 but 2024 AD. 3

**Tracking History- Dionysius**

As people have tracked history, they created their own ways of keeping dates. Only a few hundred years after the birth, death, and resurrection of Jesus Christ, faith in Him had spread into northern Africa, across the Roman empire, and the Middle East. For those who had experienced hundreds of years of persecution, they did not enjoy tracking time by the calendar of their oppressors, and saw the coming of Christ as the most important moment in history.In the sixth century, a monk by nameDionysius around the year A.D. 525 developed a dating system of tracking the years based on the life of the Lord. This system became shortened over time to be BC and AD, Before Christ and *Anno Domini* respectively. Even as non-believers have tried to come up with alternatives, **they are all centred around the life of Jesus Christ**, which continues to be the most important moment in the history of humanity.

**A.D & B.C.**

**The terms "A.D." and "B.C." have their roots in Christianity**. "A.D." stands for anno domini (Latin for "in the year of the lord"), and it refers specifically to the birth of Jesus Christ. "B.C." stands for "before Christ." The system labels years based on a traditional notion of when Jesus was born — with the "A.D." denoting years after his birth and "B.C." designating the years that predate his birth. In English, it is common for "A.D." to precede the year, so that the translation of "A.D. 2022" would read "in the year of our lord 2022." In recent years, an alternative form of B.C./A.D. has gained traction. Many publications use "C.E.," or "common era," and "B.C.E.," or "before common era" in order to make non-Christians more comfortable using the system. Before we talk about how and why the system was invented, let's get some historical context.

**Change of History into Salvation History**

**There is one event that not only completely shaped human history, but the event changed the calendar**. On our calendar, we date a certain event with the letters A.D. or B.C. Today, for instance, is January 1, 2024 AD. Those letters "A.D." in Latin say "anno domini," and means "In the Year of Our Lord." It is the abbreviated phrase of the actual phrase "*Anno Domini Nostri Jesu Christi*", which translates to "in the year of our Lord Jesus Christ.Before the Julian and later the Gregorian calendar, there never was a specific date for anything. Let us look back in the Bible. Periods of time were noted by who was the emperor or a specific event. That's why the Bible says, "In the second year of Darius the king, in the sixth month, in the first day of the month, came the word of the Lord by Haggai the prophet unto Zerubbabel the son of

Shealtiel, governor of Judah, and to Joshua the son of Johozadak, the high priest, saying … “(Hag 1:1).

**Birth of Jesus-Wholistic Change**

**However, the birth of Christ literally changed human history**. The first Christmas is the starting point on the calendar. The world was changed when Jesus entered back into it. He gave us spiritual life, not just biological life. When Jesus came, everything changed. The lives of the apostles changed. They went from being simple workers and local Jewish men to leading the movement that changed the face of the world and introduced the largest religion that has ever existed.**On a more personal level**, Sick people healed, Possessed people delivered, Sinful people forgiven and changed, Aimless people given purpose, Spiritually destitute people enriched. Jesus can change a life when entered into it. Saul changed into Paul. In the life of 12 ordinary men, Jesus changed everything. In the life of a woman caught in adultery, Jesus changed everything. Over 2000 years, Jesus is still changing people. **Above all, Jesus changed our relationship status with God**. Jesus changed how the Commandments were to be kept. He didn’t do away with the commandments, but improved them. Jesus interprets specific laws – “You have heard… Now I say to you” regarding Murder, Adultery, Divorce, Oaths, Revenge, Loving enemies, etc. Jesus changed how we are to treat other people especially women, pagans, Samaritans and children, In somma, **Jesus changed us from guilt to grace and glory.**

**BC-AD Vs BEC-CE**

Over time, particularly in the 20th century, the term **Common Era arose as a way to track time without acknowledging the reality of the life of Jesus Christ. Instead of tracking the time before the Common Era as the time Before Christ (BC), it became Before Common Era (BCE)**. The general justifications for this system include that the Roman Empire united the western world into a common way of thinking, that imposing a Christian calendar on non-Christians is imperialistic or theocratic, and that it is more inclusive to use this terminology. However, this system of describing the calendar is no different than AD and BC. They are just substitutions for the same way of dating.The system’s inclusion was implicit in the 16th-century introduction of the Gregorian calendar and it later would become an international standard in 1988 when the International Organization for Standardization released, describing an internationally accepted of dates and times.

**MY Life: BC and AD**

**How is my life Before accepting Christ Vs after accepting?**Jesus brought greatest changes more than A.D. and B.C. Are we living a life that in the BC (Before Christ) kind of way, or are you living an AD kind of life, a life proving Jesus is LORD?For those who know God and have a relationship with Him through Jesus Christ, the incarnation of the Messiah – the Christ – is the most important event in history. Valuing this moment in time keeps Christians focused on what matters most in life. It is also uplifting when times are difficult to see how God’s timing worked from the Fall of man to the incarnation, and how patient He is since the Ascension, so that everyone may have an opportunity to repent of their sins and have a relationship with Him. While there is nothing inherently wrong with the CE/BCE system, since it tracks time the same way, it tries to pretend the life of Christ can be ignored, or even pretend He did not exist despite evidence of His life, even outside *the Bible*. Keeping Jesus, a part of the cultural zeitgeist is a way to point people to Him. When the conversation about AD verses CE comes up, use the opportunity to evangelize, and share the truth of the love of God.


***Greetings and Prayers for your Gregorian Calendar 2024***

## II. Holy Father's General Intension: for the Gift of Diversity in the Church

We pray that the Holy Spirit may help us to recognize the gift of different Charisms within the Christian community and to discover the richness of different traditions and rituals in the Catholic Church.

## III. Message of the Holy Father for World Day of Peace: "Pope warns of risks of AI for peace"

In his annual Message for the World Day of Peace, Pope Francis urges world leaders to ensure that progress in developing forms of "artificial intelligence " "will ultimately serve the cause of human fraternity and peace." The message, dedicated to the theme 'Artificial Intelligence and Peace,' was released by the Vatican on Thursday ahead of the 57th World Day of Peace, 1 January 2024.



**Inherent ambivalence of techno-scientific advances**

In it, Pope Francis draws attention to the "ethical dimension "of these new technologies which are revolutionizing humanity in all spheres of life, highlighting the ambivalence inherent in any progress in science and technology. On the one hand, he says, it can lead to the betterment of humanity and the transformation of the world if it "contributes to greater order in human society and greater fraternal communion and freedom" On the other hand, techno-scientific advances, especially in the digital sphere, "are placing in human hands a vast array of options, including some that may pose a risk to our survival and endanger our common home."

**No technological innovation is "neutral"**

The message recalls that no scientific research and technological innovation is "neutral": "As fully human activities, the directions they take reflect choices conditioned by personal, social, and cultural values in any given age. The same must be said of the results they produce: precisely as the fruit of specifically human ways of approaching the world around us, the latter always have an ethical dimension, closely linked to decisions made by those who design their experimentation and direct their production towards particular objectives."

**Ethical issues**

Hence the need, "to establish bodies charged with examining the ethical issues arising in this field and protecting the rights of those who employ forms of artificial intelligence or are affected by them." "We have a duty to broaden our gaze and to direct techno-scientific research towards the pursuit of peace and the common good, in the service of the integral development of individuals and communities." "Technological developments that do not lead to an improvement in the quality of life of all humanity, but on the contrary aggravate inequalities and conflicts, can never count as true progress," the Pope says. The message goes on to

highlight the many challenges posed by AI which are "anthropological, educational, social and political."

**Risks for democratic societies**

The ability of certain devices to produce coherent texts, for example, "is no guarantee of their reliability." This, the Pope says, "poses a serious problem when artificial intelligence is deployed in campaigns of disinformation that spread false news and lead to a growing distrust of the communications media." The misuse of these technologies can also have other negative consequences "such as discrimination, interference in elections, the rise of a surveillance society, digital exclusion and the exacerbation of an individualism increasingly disconnected from society", all of which are threats to world peace.

**Algorithms must not determine how we understand human rights**

He insists on the "burning" ethical issues posed by AI, including discrimination, manipulation, or social control: "Reliance on automatic processes that categorize individuals, for instance, by the pervasive use of surveillance or the adoption of social credit systems, could likewise have profound repercussions on the social fabric by establishing a ranking among citizens." "Algorithms must not be allowed to determine how we understand human rights, to set aside the essential human values of compassion, mercy, and forgiveness", the Pope stresses, also highlighting the impact of new technologies on the workplace.

**Weaponization of artificial intelligence**

Pope Francis expresses particular concern for the "weaponization of artificial intelligence," citing in particular Lethal Autonomous Weapon Systems (LAWS), drawing attention to the risk of sophisticated weapons ending up in the hands of terrorists. "The most advanced technological applications should not be employed to facilitate the violent resolution of conflicts, but rather to pave the way for peace." On the positive side, Pope Francis notes that artificial intelligence can be used to promote integral human development, by introducing "important innovations in agriculture, education, and culture, an improved level of life for entire nations and peoples, and the growth of human fraternity and social friendship."

**Challenges for education**

The message goes on to highlight the challenges posed by AI to the education of the new generations who are growing up "in cultural environments pervaded by technology." In this regard, the Pope points to the urgent need to educate young people in the use of artificial intelligence. This education, he says, "should aim above all at promoting critical thinking."

**Need for an international treaty to regulate AI**

Pope Francis therefore urges the global community of nations to work together to adopt a binding international treaty that regulates the development and use of artificial intelligence in its many forms: "The global scale of artificial intelligence makes it clear that, alongside the responsibility of sovereign states to regulate its use internally, international organizations can play a decisive role in reaching multilateral agreements and coordinating their application and enforcement.

## IV. NEWS from DICASTERY FOR THE DOCTRINE OF THE FAITH
## Declaration on the Pastoral Meaning of Blessings- FIDUCIA SUPPLICANS
## DOCTRINAL DECLARATION OPENS POSSIBILITY OF BLESSING COUPLES IN IRREGULAR SITUATIONS

**With the Declaration "Fiducia supplicans" issued by the Dicastery for the Doctrine of the Faith, approved by Pope Francis, it will be possible to bless same-sex couples but without any type of ritualization or offering the impression of a marriage. The doctrine regarding marriage does not change, and the blessing does not signify approval of the union.**

When two people request a blessing, even if their situation as a couple is "irregular," it will be possible for the ordained minister to consent. However, this gesture of pastoral closeness must avoid any elements that remotely resemble a marriage rite. This is what is stated the Declaration "*Fiducia supplicans*" on the pastoral meaning of blessings, published by the Dicastery for the Doctrine of the Faith and approved by Pope Francis.

The document explores the theme of blessings, distinguishing between ritual and liturgical ones, and spontaneous ones more akin to signs of popular devotion. It is precisely in this second category there is now consideration of the possibility of welcoming even those who do not live according to the norms of Christian moral doctrine but humbly request to be blessed. 23 years have passed since the former "Holy Office" published a Declaration (the last one was in August 2000 with "Dominus Jesus"), a document of such doctrinal importance. "*Fiducia supplicans*" begins with the introduction by the prefect, Cardinal Victor Fernandez, who explains that the Declaration considers the "pastoral meaning of blessings," allowing "a broadening and enrichment of the classical understanding" through a theological reflection "based on the pastoral vision of Pope Francis."

**A shepherd's heart that never closes the door**

It is a reflection that "implies a real development from what has been said about blessings up until now, reaching an understanding of the possibility "of blessing couples in irregular situations and same-sex couples without officially validating their status or changing in any way the Church's perennial teaching on marriage." After the first paragraphs (1-3) that recall the previous pronouncement of 2021 that is now further developed and superseded, the Declaration presents the blessing in the Sacrament of Marriage (paragraphs 4-6) stating as inadmissible "rites and prayers that could create confusion between what constitutes marriage" and "what contradicts it," by avoiding any implication that "something that is not marriage is being recognized as marriage." It is reiterated that according to the "perennial Catholic doctrine" only sexual relations between a man and a woman in the context of marriage are considered lawful.

A second extensive part of the Declaration (paragraphs 7-30) analyzes the meaning of different blessings, whose recipients are people, objects of worship, and places of life. It is recalled that "from a strictly liturgical point of view," the blessing requires that what is blessed "be conformed to God's will, as expressed in the teachings of the Church."

"When a blessing is invoked on certain human relationships" through a special liturgical rite, the Declaration notes, "it is necessary that what is blessed corresponds with God's designs written in creation" (par. 11). Therefore, the Church does not have the power to impart a liturgical blessing on irregular or same-sex couples. It is also necessary to avoid the risk of reducing the meaning of blessings to this point of view only, expecting for a simple blessing

"the same moral conditions for a simple blessing that are called for in the reception of the sacraments" (par. 12).

After analyzing blessings in Scripture, the Declaration offers a theological-pastoral understanding. Those who ask for a blessing show themselves "to be in need of God's saving presence" in their lives by expressing "a petition for God's assistance, a plea to live better" (par. 21). This request should be received and valued "outside of a liturgical framework" when found "in a realm of greater spontaneity and freedom" (par. 23).

When seeing them from the perspective of popular piety, "blessings should be evaluated as acts of devotion." Those requesting a blessing "should not be required to have prior moral perfection" as a precondition, the Declaration notes. Exploring this distinction, based on the response of Pope Francis to the *dubia* published last October that called for discernment on the possibility of "forms of blessing, requested by one or more persons, that do not convey an erroneous conception of marriage" (par. 26), the Declaration affirms that this kind of blessing "is offered to all without requiring anything," helping people feel that they are still blessed despite their mistakes and that "their heavenly Father continues to will their good and to hope that they will ultimately open themselves to the good" (par. 27).

There are "several occasions when people spontaneously ask for a blessing, whether on pilgrimages, at shrines, or even on the street when they meet a priest and these blessings "are meant for everyone; no one is to be excluded from them" (par. 28). While it is not appropriate to establish "procedures or rituals" for such cases, the ordained minister may join in the prayer of those persons who "although in a union that cannot be compared in any way to a marriage, desire to entrust themselves to the Lord and his mercy, to invoke his help, and to be guided to a greater understanding of his plan of love and of truth" (par. 30).

The third part of the Declaration (paragraphs 31-41) opens then to the possibility of these blessings that represent a sign for those who "recognizing themselves to be destitute and in need of his help—do not claim a legitimation of their own status, but who beg that all that is true, good, and humanly valid in their lives and their relationships be enriched, healed, and elevated by the presence of the Holy Spirit" (par. 31).

These blessings should not necessarily become the norm, the Statement notes, but entrusted to "a practical discernment in particular circumstances" (par. 37). Although the couple is blessed but not the union, the Declaration notes that what is blessed is the legitimate relationship between the two people: in "a brief prayer preceding this spontaneous blessing, the ordained minister could ask that the individuals have peace, health, a spirit of patience, dialogue, and mutual assistance—but also God's light and strength to be able to fulfill his will completely" (par. 38).

Also clarified is that to avoid "any form of confusion or scandal," that when a couple in an irregular situation or same-sex couples ask for a blessing, it "should never be imparted in concurrence with the ceremonies of a civil union, and not even in connection with them. Nor can it be performed with any clothing, gestures, or words that are proper to a wedding" (par. 39). This kind of blessing "may instead find its place in other contexts, such as a visit to a shrine, a meeting with a priest, a prayer recited in a group, or during a pilgrimage" (par. 40).

In conclusion, the fourth chapter (paragraphs 42-45) recalls that "even when a person's relationship with God is clouded by sin, he can always ask for a blessing, stretching out his hand to God" and desiring a blessing "can be the possible good in some situations" (par. 43).

# క్రైస్తవ సమైక్యతా ఆదివారం

## దివ్య బలిపూజ ఆరాధనా క్రమము

### జనవరి 21, 2024 / 3వ సామాన్య ఆదివారం

**పరిచయం**

ఈ రోజు శ్రీ సభ దైవార్చన సంవత్సరంలో 3వ సామాన్య ఆదివారాన్ని కొనియాడుతుంది. భారత దేశంలో ఈ ఆదివారాన్ని 'క్రైస్తవ సమైక్యతా ఆదివారం' గా పాటిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగానున్న క్రైస్తవ సంఘాలన్నీ సమైక్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనా క్రమాన్ని తయారు చేసుకొని పాటిస్తున్నాము. జనవరి 18వ తేదీ నుండి ప్రపంచ వ్యాప్తంగా నున్న వివిధ క్రైస్తవ సంఘాలన్నింటితో కలసి క్రైస్తవ సమైక్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. జనవరి 25వ తేదీన పునీత పౌలుగారి మనోఃపరివర్తన మహోత్సవం నాడు క్రైస్తవ సమైక్యత అష్టమ దినాలు ముగుస్తాయి. పునీత పౌలుగారిని ఆదర్శంగా తీసుకొని క్రైస్తవ సమైక్యత దిశగా మన ఆలోచనల్లో, ఆచరణల్లో మార్పు రావాలి. స్వార్థం, గర్వం లాంటి దుష్ట లక్షణాలతో ప్రభావితమైన కొన్ని చారిత్రక సంఘటనలు క్రైస్తవ సంఘాల మధ్య విభజనలకు కారణాలయ్యాయి. ఈ దివ్యబలి పూజ పీఠం సమీపించిన మనందరం నేటికీ మనోవేధన అనుభవిస్తున్న శ్రీసభ త్వరగా విభజన గాయాల నుండి కోలుకోవాలని; మనందరం ఏక మందగా, ఒకే మేపరి క్రీస్తుని ఆరాధిస్తూ, కలసి మెలసి ఐక్యతతో ముందుకు నడవాలని ఆ తండ్రి దేవుని ప్రార్థించుదము.

**మొదటి పఠనము : యోనా 3:1-5,10**

40 రోజులలో నీనెవె మహానగరం నాశనమగునన్న యోనా ప్రవక్త ప్రవచనాలు అర్థం చేసుకోవడం చాలా కష్టం. ప్రవక్తల గ్రంథంలో కఠినమైన తీర్పులు, బాధాకరమైన నేరారోపణలు చూడగలం. యోనా ప్రవక్త ప్రవచనాలకు నీనెవె మహానగరం సానుకూలంగా స్పందించడం చాలా గొప్ప విషయం.

**రెండవ పఠనం : 1 కొరింతి 7:29-31**

పునీత పౌలుగారు కొరింతి సంఘానికి ఈ లోక జీవితం శాశ్వతం కాదని గుర్తుచేస్తూ ఎప్పటికైనా మన శాశ్వత నివాసం పరలోకమని ప్రబోధించాడు. క్రీస్తు ప్రభువుని రెండవ రాకడ కోసం ఆశతో నిరీక్షించమని బోధించాడు.

**సువార్త పాఠం : మార్కు 1:14-20**

మార్కు సువార్త లోని ఈ ప్రారంభ వాక్యాలు హృదయ పరివర్తన, విశ్వాస ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. దైవరాజ్య స్థాపనకు ఈ రెండు ముఖ్యమైనవని గ్రహించాలి. కాలయాపన చేయకుండా త్వరగా హృదయ పరివర్తన చెందాలి. ఈ మారుమనస్సు మనలను విశ్వాసంలోనికి నడిపించాలి.



**ప్రసంగానికి ఉపకరించు అంశాలు:**

*(మూడు పరిశుద్ధగ్రంథ పాఠాలకు ఉపోద్ఘాతముగా ఇవ్వబడిన అంశాలను ప్రసంగానికి వినియోగించుకోవచ్చును. ఈ క్రింది మరి కొన్ని అంశాలను కూడా ఉపయోగించుకో వచ్చును).*

సువార్తా గ్రంథాలలో తరచుగా క్రీస్తు ప్రభువు ప్రజలను తన శిష్యులుగా ఉండమని పిలవటం చూస్తాం. ఈనాటి సువార్తా పఠనంలో క్రీస్తు ప్రభువు ప్రజలను హృదయ పరివర్తన చెందమని మరియు కొంతమందిని అపోస్తులులుగా చేసుకోటానికి పిలవటం చూస్తున్నాం. హృదయ పరివర్తన, శిష్యరికం ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం కలిగి ఉన్న అంశాలు. ఒకటి మరొకటికి దారి చూపుతుంది. నిజమైన క్రీస్తు శిష్యులు వారి వారి స్వలాభాలోచనలు, మార్గాలు, అభిప్రాయాలు వదులుకొని నిత్యం క్రీస్తులో నూతన సృష్టిగా రూపాంతరం చెందాలి. క్రైస్తవ శిష్యరికం కేవలం మంచి నైతిక విలువలు కలిగిన జీవన విధానంతోనే ఆగిపోరాదు. అంతకు మించి లోతైన శిష్యరికం చేయాలి.

పరిశుద్ధాత్మ శక్తితో నిత్యం దైవరాజ్య విలువలకు కట్టుబడి జీవించటమే నిజమైన శిష్యరికం. పరిశుద్ధాత్మ దేవుని అభిషేకాన్ని, ప్రేరేపణని, శక్తిని విశాల హృదయంతో స్వీకరించటమే శిష్యరికం. ఈ విధంగా మన మన జీవిత ప్రతికోణంలోనూ క్రీస్తుని జీవిత విలువలను, లక్షణాలను చూడగలం.

**శిష్యరిక లక్ష్యం:** క్రీస్తు ప్రభుని వారి జీవితాలకు ఏకైక దేవుడిగా చేసుకోవడమే శిష్యరిక ప్రధాన లక్ష్యం. ప్రభుని పిలుపు విన్న బెస్తలు వారి వారి వలలను, మరి కొంతమంది వారి తండ్రిని జీతగాండ్రతో పడవలో విడిచిపెట్టి ప్రభుని వెంబడించారు (మార్కు 1:18-20). వారి జీవనోపాధికి అవసరమైన వాటిని విడిచిపెట్టి క్రీస్తు ప్రభువునే జీవనోపాధిగా చేసుకోవడం గమనించదగిన అంశం.

**క్రీస్తు ప్రభువుని జీవనశైలిని అనుసరించటమే శిష్యుని ప్రధాన కర్తవ్యం.** "గురువు వలె శిష్యుడు అయిన చాలును" (మత్తయి 10:25). "నన్ను అనుసరింపుడు" అన్న క్రీస్తుని పిలుపు తన జీవిత శైలిని అనుసరించమని పిలచిన పిలుపుగా గ్రహించాలి. శిష్యులు ప్రభువుని అనుసరించి ఆయన్ని తెలుసుకున్నారు. "వచ్చి చూడుడు" (యోహాను 1:39) అన్న ఈ మాటలలో ప్రభువుని జీవనశైలిని గమనించి, నేర్చుకొని, పాటించి, రూపాంతరం చెందమనే అర్థం గ్రహించాలి. "నేను ఆయన యందు ఉన్నానని చెప్పుకొనెడివాడు, ఆయన ఎటుల నడుచుకొనెనో అటులనే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు" (1 యోహాను 2:6).

పునీత పౌలు గారు కొరింతి సంఘానికి రాసిన లేఖలోని వాక్యాలు: "ఎవడైనను క్రీస్తునందున్న యెడల అతడు నూతన సృష్టి ! పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింతి 5:17) పరిశీలించదగినవి. క్రీస్తు ప్రభువుని శిష్యులుగా ఉండటం అంటే వారి వారి అనుదిన జీవిత విధానాలను నిత్యం మార్చుకుంటూ క్రీస్తుని జీవనశైలికి దగ్గరగా జీవించాలి. పునీత పౌలు గారు ఎఫెసీయులకు రాసిన లేఖలో ప్రస్తావించబడినట్లుగా శిష్యులు క్రీస్తుని అనుచరులుగా మారాలి (ఎఫెసీ 5:1). ప్రభుని అంటిపెట్టుకొని ఉంటే క్రమంగా ప్రభువుని లాగా మారగలం (యోహాను 15:4). నిజమైన శిష్యులు క్రీస్తు ప్రభువుని నిత్యం

ప్రేమిస్తూ, సేవిస్తూ కతజ్ఞులై ఉందురు (యోహాను 14:21). శిష్యుడు తన గురువునే అన్నిటికంటే అధికంగా ప్రేమించును. సమస్తాన్ని త్యజించి తన గురువునే ఆధారంగా చేసుకుని జీవించును (మత్తయి 6 :24).

ప్రభువు మనలను తన శిష్యులుగా ఉండమని పిలుస్తున్న పిలుపులోని ప్రధాన ఉద్దేశం ఏమిటో మనం గ్రహించే ప్రయత్నం చేయాలి. మనకు తండ్రి దేవున్ని తెలియపరచడానికి, తండ్రి ప్రేమను మనకు రుచి చూపించడానికై క్రీస్తు ప్రభువు మనల్ని పిలుస్తున్నాడు (యోహాను 14:7). క్రీస్తు ద్వారా తండ్రి మమతానురాగాలను, దయాకనికరాలను మనం తెలుసుకోగలం. మన ఈ జీవితం ఫలించాలన్నా, ఈ క్రియలు సజీవంగా నిలవాలన్నా, మనం క్రీస్తుని అంటిపెట్టుకొని ఉండాలి (యోహాను 15:8 ). నిజమైన శిష్యుడు తన గురువు కష్టంలో కూడా పాలుపంచుకోవాలి. తన అనుదిన సిలువను ఎత్తుకొని వెంబడించటానికి సిద్ధంగా ఉండాలి (ఫిలిప్పీ 1:29) .

క్రీస్తుకు సాక్షిగా జీవించే క్రమంలో కష్టాలు ఎదురైనప్పుడు సువార్త విలువలు విడచిపెట్టటం శిష్యరికపు లక్షణం కాదు. పునీత రెండవ జాన్ పాల్ పావ్ గారు తన అపోస్తోలిక లేఖైన 'ఆసియా ఖండంలో శ్రీ సభ' లో రాసినట్లుగా వేదసాక్షి మరణాలే నిజమైన క్రైస్తవ మత సారాంశాన్ని ప్రపంచానికి వెల్లడి చేస్తాయి.

సువార్తా ప్రచార సాధనాలు, కార్యక్రమాలు, విధివిధానాల అవసరత ఉన్నప్పటికీ వేద సాక్ష్యం లేని సువార్త ప్రబోధం పరిపూర్ణం కాదు. ప్రభుని కోసం రక్తం చిందించిన వేలాదిమంది వేదసాక్షులు క్రీస్తుని జీవనశైలిని అనుసరించి జీవించిన నిజమైన శిష్యులు.

క్రీస్తు ప్రభువు కొంతమంది బెస్తలను పిలుచుకొని వారిద్వారా మరింత మందిని శిష్యులుగా పిలువ సంకల్పించారు. క్రీస్తు తాను బెస్తలను పిలిచినట్లుగా మనం కూడా ఈ లోకంలో ఎంతో మందిని ఆయన శిష్యులుగా చేయమని ఆజ్ఞ ఇచ్చారు (మత్తయి 28:19; యోహాను 21:15; 2 తిమోతి 2:2).

క్రీస్తు ప్రభువుని అనుసరించటం సులభం కాదు. గొప్ప త్యాగం కావాలి. ఇరుకైన మార్గంలో, ఇరుకైన ద్వారం గుండా పయనించాలి. మన సౌకర్యాలను, స్వలాభాలను, ఆలోచనలను సంపూర్ణంగా త్యజించననే తప్ప, దైవ చిత్తాన్ని పూర్తిగా తెలుసుకొని జీవించలేము. క్రీస్తు ప్రభువుని ఈ మాటలు అపోస్తులలను చాలా కలవరపాటుకు గురిచేసాయి. క్రీస్తుని అనుసరించాలా లేదా అన్న సందేహంలోనికి నెట్టాయి.

ఈ అధునాతన ప్రపంచంలో మన ఆధ్యాత్మిక జీవితానికి బహువిషయాశక్తి సవాలుగా నిలుస్తుంది. తన శిష్యులు అనునిత్యం సర్వవేళల్లో, 24X7, క్రీస్తుప్రభువుని పరిచర్య కోసం పనిచేస్తుండాలి. క్రీస్తుని జీవనశైలి తప్ప మరేది శిష్యుల జీవితానికి కేంద్రం కారాదు. మన కుటుంబ జీవితం, ఉద్యోగం, ప్రయాణాలు, స్నేహితులు, ఆర్థికలావాదేవీలు, మన్నగు వాటి మధ్య మన ఆధ్యాత్మిక జీవన గమనం ఎలా కొనసాగిస్తామనేది ముఖ్యం (లూకా 9:3; 12:32). కొన్నిసార్లు మన శక్తియుక్తులతోటి, వనరులతో ఈ దైవ రాజ్య స్థాపన చేయాలనుకుంటాం. కానీ దైవ ప్రణాళికను గ్రహించి ముందుకు నడిస్తే ఈ పరిచర్య ఫలప్రదం కాగలదు.



## సకల విశ్వాసుల ప్రార్థనలు

**గురువు :** ప్రియ సహోదరీ సహోదరులారా! మన అనుదిన అవసరాల కోసం, ముఖ్యంగా పలుశాఖలుగా విభజింపబడిన క్రైస్తవ సంఘం ఈ విభజన గాయాలనుండి త్వరగా కోలుకోవాలని, ఐక్యతకు మూలం, చిహ్నం అయిన పరలోక తండ్రిని ప్రార్థించుదాం.
**అందరు: ఓ ప్రభువా, మా ప్రార్థన ఆలకించండి.**

1. మన జ్ఞాన తండ్రి పోప్ ఫ్రాన్సిస్ గారి కోసం ప్రార్థించుదాం. క్రీస్తు ప్రభువు ఆశించిన ఒకే మంద, ఒకే మేపరిగ క్రీస్తు సంఘ నిర్మాణానికి పోప్ గారు చేసే ప్రతి ప్రయత్నాన్ని ఫలింప చేయమని ప్రార్థించుదాం. **అందరు :** ఓ ప్రభువా ..

2. క్రైస్తవ సమైక్యతా సాధన కోసం పనిచేస్తున్న వారందరి కోసం ప్రార్థించుదాం. వారి నిస్వార్థ సేవలను ఫలింప చేయమని, ఐక్యత సాధన కోసం వారి కంటున్న కలలన్నీ త్వరగా నెరవేరునట్లు చేయమని ప్రార్థించుదాం. **అందరు :** ఓ ప్రభువా ..

3. దాడులకు, హింసలకు, బెదిరింపులకు గురైతున్న మన తోటి క్రైస్తవశాఖలకు చెందిన వారందరి కోసం ప్రార్థించుదాం. వారు ఎదుర్కొంటున్న హింసలు, వేదసాక్షి మరణాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ శాఖలను బలోపేతం చేయాలని, ఐక్యతా సాధన త్వరితగతిలో జరగాలని ప్రార్థించుదాం. **అందరు :** ఓ ప్రభువా ..

4. క్లిష్ట పరిస్థితులలోనున్న బుర్కినా ఫాసో దేశం కోసం, వారి దేశ అభ్యున్నతి కోసం, కలసి ప్రార్థన చేస్తూ, కలసికట్టుగా నడుస్తూ, ప్రేమను కేంద్రంగా చేసుకోవాలని ప్రార్థించుదాం. ప్రస్తుత పరిస్థితులకు భయపడకుండా దైవ మానవ ప్రేమ పునఃస్థాపనకు వారు చేసే ప్రతి ప్రయత్నం ఫలించాలని ప్రార్థించుదాం. **అందరు :** ఓ ప్రభువా ..

5. మన భారతదేశంలోనున్న క్రైస్తవ సంఘాలలో విశ్వాసబలోపేతం కోసం ప్రార్థించుదాం. కుల మత భేదాలకతీతంగా, వర్గ, వర్ణ సంకుచిత మనస్తత్వానికి లోబడకుండా, ఒకే మేపరి అయిన క్రీస్తు వైపుకు చూస్తూ విశ్వాస జీవితాలను కొనసాగించునట్లు ప్రార్థించుదాం. **అందరు :** ఓ ప్రభువా ..

6. మన విచారణ కోసం ప్రార్థించుదాం. మన విచారణ పరిధిలో ఉన్న వివిధ క్రైస్తవ శాఖల సమైక్యత కోసం, ఈ విభజన గాయాలకు క్రీస్తుని దేహం ఎంత బాధపడుతుందో ఆలోచిస్తూ త్వరగా కోలుకోవాలని, సమైక్యతా స్థాపన జరగాలని ప్రార్థించుదాం. **అందరు:** ఓ ప్రభువా..

**గురువు :** ప్రేమగల తండ్రీ! మా దేశంలో క్రైస్తవ సమైక్యతా స్థాపన కోసం ఆరాటపడుతున్న ఈ బిడ్డల ప్రార్థన ఆలకించండి. ఈ క్రైస్తవ సమైక్యతా వారంలో, ముఖ్యంగా ఈనాడు మీకు విన్నవించుకుంటున్న మనవులను ఆలకించమని మా ప్రభువైన క్రీస్తు ద్వారా వేడుకొంటున్నాము. ఆమెన్.

| |
|---|
| **మూలం: భారతదేశ కతోలిక పీఠాధిపతుల సమాఖ్య (CCBI) క్రైస్తవ సమైక్యతా విభాగం** |
| **సమర్పణ: తెలుగు కతోలిక పీఠాధిపతుల మండలి క్రైస్తవ సమైక్యతా విభాగం**<br>**స్వేచ్చానువాదం: గురుశ్రీ బత్తిని బాలస్వామి, గుంటూరు పీఠం** |

**VI. Christian Unity Octave Prayer Services: January 18-25**

# క్రైస్తవ సమైక్యత కోసం ప్రత్యేక ప్రార్థనా వారం

**జనవరి 18-25, 2024**

**ముఖ్యాంశం:** *" నీ దేవుడైన ప్రభువును ప్రేమింపుము... నిన్ను నీవు ప్రేమించుకొనునట్లే నీ పొరుగువానిని ప్రేమింపుము "* (లూకా **10:27**).

## క్రైస్తవ సమైక్యతా ప్రార్థనా క్రమము

### దేవునిప్రేమ కూటమి మరియు పాలిభాగస్వామ్యము

**పాఠకుడు (పా) :** ఆఫ్రికాఖండము నందలి బుర్కినా ఫాసో దేశములో ప్రయాణబడలికచే వచ్చిన అతిధులతో సొరకాయ చిప్పవంటి కలశములో నుండి నీటిని పంచుకొనుట పరిపాటి. ఇది స్వాగతమును, అతిధ్యమును మరియు సహవాసమును వ్యక్తీకరిస్తుంది. అతిథులు సేదతీరిన తదనంతరము సంభాషణ ఆరంభించి వారి సందర్శన యొక్క ఉద్దేశ్యమును వ్యక్తపరచుదురు.

మనము ఇచట చేరి ప్రార్థనలో ప్రవేశించుచుండగా అలనాడు అబ్రహాము ముగ్గురు సందర్శకులను ఆహ్వానించి నీళ్ళిచ్చి వారికి సేదదీర్చిన రీతికి, దాని సంకేతముగ మనమందరము వెలుగుచున్న ఈ దీపప్రమిద నుండి వెలుగును ఒకరి నుండి ఒకరు స్వీకరించవలసినదిగా మిమ్ములను మేము ఆహ్వానించుచున్నాము.

*(అతిధ్యమిచ్చు సంఘమందలి ఒక సభ్యుడు మిగిలిన సంఘముల ప్రతినిధులతో కలసి క్రొవ్వొత్తి వెలుగును పంచును. ఒక గీతాలాపాన గావింపబడుచుండగా వెలుగుచున్న దీప ప్రమిద పరిశుద్ధ స్థలమునకు తిరిగి చేరు క్రమములో ఆరాధన నడిపించు నాయకులు ప్రదక్షణలో చేరుదురు).*

### ప్రార్థన ఆహ్వానము

**నాయకుడు (నా) :** తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామమున .....

**సంఘము (సం) : ఆమెన్.**

నా : క్రైస్తవ సమైక్యత విశదమగునట్లు సహోదరీ సహోదరములుగ మనమిచట

ప్రార్థింపకూడియున్నాము. మన ఆరాధన హృదయాంతరాళములో మంచి సమరీయుని ఉపమానంలో మనము వినియున్న "దేవుని ప్రేమించుట మరియు మనవలె మన పొరుగు వానిని ప్రేమించుట" అను దేవుని పిలుపున్నది.

"ప్రేమింపుడు" అను ఆయన ఆజ్ఞను మననము చేసికొనుచూ కృతజ్ఞతా వందనములతో ఆ దేవుని ప్రేమను చవిచూచుటకు మనము సమాయత్తమగుదము.

సం : **మీ సృష్టి కార్యములో మిమ్మును మీరు బయల్పరచుకొని సకల జనులను మీ సముఖమున జీవింప పిలిచినందులకు – తండ్రీ, మీకు మహిమ కలుగునుగాక!**

**మా అందరి కొరకు మిమ్మును మీరు సంపూర్ణముగా ఒసగి అదే విధమున చేయవలెనని మమ్ము ఆహ్వానించుచున్నందులకు – క్రీస్తు యేసువా, మీకు మహిమ కలుగునుగాక !**

**ప్రేమలో మరియు ఐక్యతలో మమ్ము సంఘటిత మొనర్చుచున్నందులకు – పరిశుద్ధాత్ముడా, మీకు మహిమ కలుగునుగాక !**

**ఎవనియందు మేము సృజింపబడి, విమోచింపబడి మరియు ఒకటిగా మలచబడితిమో ఆ ప్రేమామయుడవైన దేవా, మీకు మహిమ కలుగునుగాక ! ఆమెన్.**

**స్తుతి గీతము** *(ఏదైనా ఒక గీతం పాడవచ్చును)*

## కృతజ్ఞతాస్తుతి ప్రార్థన

పా : మన హృదయములను స్తుతులతో దేవుని వైపునకు మరల్చుదము. మేము ఎన్నటికిని నిరీక్షణ కోల్పోకుండునటుల నీ ప్రేమను మా హృదయములలో ధారవోయుచున్నందులకై ప్రభువా, మీకు స్తుతులు. చెడిపోయి, గాయపడిన మా హృదయములను స్వస్థపరచి మా జీవితములలో సకల భయముల నుండి మీ ప్రేమతో విముక్తుల గావించితివి. ప్రేమ మరియు నిరీక్షణయనెడి విత్తనములను లోక కళ్యాణము కొరకై వెదజల్లెడి స్త్రీ పురుషులను పంపినందుకు మీకు స్తుతులు.

సం : **ప్రభువా, మేము నిన్ను స్తుతించుచున్నాము.**

పా : నిత్యుడవగు దేవా, సమస్త మానవాళి విమోచకుడును, మీ కుమారుడునైన యేసును మాకు బహుమతిగా నిచ్చినందులకు మీకు వందనములు. ప్రతి

స్థలమందును మీ ప్రజల మధ్య మారుమనస్సు, మరియు విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ అను సుకృత పుణ్యములను అంకురింపచేసిన మీ కృపనుబట్టి మీకు వందనములు.

సం : **ప్రభువా, మేము నిన్ను వందించుచున్నాము.**

నా : ప్రేమగల దేవా, సమస్త మానవాళిపై మీకు గల ఉదార ప్రేమ, సంపూర్ణమైనది. మా అవగాహనకు మించినది. జాతి, లింగ, సామాజిక అంతస్థుల అంతరములనెంచని మీ ప్రేమను బట్టి మిమ్ము నారాధించుచున్నాము. మా యెడల ప్రేమతో మీ కుమారుడైన యేసు క్రీస్తును ఈ లోకమునకు పంపి పరిశుద్ధాత్మ ద్వారా మా జీవితములలో మీ నిరంతర ప్రేమను నింపుచున్నందులకు మిమ్ము మేము ఆరాధించుచున్నాము.

సం : **ప్రభువా, మేము నిన్ను ఆరాధించుచున్నాము.**

## పశ్చాత్తాప ప్రార్థన

నా : ఓ దేవా, మా పాపముల నొప్పుకొనుటకు ఇప్పుడు మీ సన్నిధికి వచ్చితిమి.

పా : దయాపూర్ణుడవైన దేవా :

సం : **మమ్మును క్షమించి స్వస్థపరచుము**

పా : దేవా, మిమ్ము విస్మరించి, 'ప్రేమింపుడు' అను మీ ఆజ్ఞను నిర్లక్ష్యపరచి సుఖాసక్తులమై మేము మీకును మరియు మా పొరుగువారికిని విముఖులమైతిమి. మా స్వార్థము మరియు మాలోని అహంకార మరియు స్వాధికార కాంక్ష మమ్ము మీ నుండి వేరుపరచెను. *(కొద్దిసేపు మౌనం)*

పా : దయాపూర్ణుడవైన దేవా :

సం : **మమ్మును క్షమించి స్వస్థపరచుము.**

పా : ఇతరులలోని మానవత్వమును అప్రతిష్ఠపాలుచేయు సిద్ధాంతములను మేము అంగీకరించినపుడు, "ఒకరినొకరు ప్రేమింపుడు" అను మీ ఆజ్ఞను మేము విడచి ద్వేషము, హింసయనెడి బీజములనునాటి అడ్డుగోడలను నిర్మించుకొనుచున్నాము. *(కొద్దిసేపు మౌనం)*

పా : దయాపూర్ణుడైన దేవా :

**సం : మమ్మును క్షమించి స్వస్థపరచుము.**

పా : మేము మా హృదయములను కఠినపరచుకొని మమ్మును మేమే మోసగించుకొంటిమి. మేము కనికరములేక మమ్ము విభేదించిన వారిలో యేసును ఎంతమాత్రము చూడజాలకుంటిమి. *(కొద్దిసేపు మౌనం)*

పా : దయాపూర్ణుడైన దేవా :

**సం : మమ్మును క్షమించి స్వస్థపరచుము.**

పా : మా అందరి యెడల అనంతము మరియు అనాక్షేపణీయమైన మీ ప్రేమను మా హృదయములలోనికి మరియు మనస్సులలోనికి స్వీకరింప మేము విఫలులమైతిమి. ఇట్టి ప్రేమను వెల్లడి చేయకయుండుట వలన, ప్రపంచము స్వార్థము, హింస, ఉదాసీనత మరియు అర్ధరహితమైన అంధకారమయమైనది. *(కొద్దిసేపు మౌనం)*

పా : దయాపూర్ణుడైన దేవా :

**సం : మమ్మును క్షమించి స్వస్థపరచుము.**

నా : దేవా, కాలము సంపూర్ణమైనపుడు సమస్తసృష్టిని విమోచింప మీరు పంపిన మా ప్రభువైన యేసు క్రీస్తు యొక్క తండ్రీ ! మా మీద దయచూపి, మా పాపములకుగాను, మమ్ము మన్నించి మీ పరిశుద్ధాత్మచే మాకు పరివర్తనముగావింప మిమ్ము వేడుకొనుచున్నాము.

**సం : ఏకకంఠముతో మనము స్తుతించు దేవుని మహిమ పరచెదము.**

## Trisagion

**సం : పరిశుద్ధ దేవా !**
**బలాఢ్యుడైన దేవా !**
**పరిశుద్ధుడా, శాశ్వతుడా, మమ్ము కరుణించండి !**

**పాత నిబంధన పాఠ్యభాగము: ఆదికాండము 18:1-8** *(అతిథి దేవోభవ:)*

**పా:** "మమ్రేయొద్ద ఉన్న సింధూరవృక్ష వనమున దేవుడు అబ్రహామునకు కనబడెను"...

## ప్రత్యుత్తర భక్తి కీర్తన: కీర్తన 138

**పా :** ఓ ప్రభూ! నేను నీకు హృదయ పూర్వకముగా వందనములు అర్పింతును. దైవముల ముందట నిన్ను కీర్తింతును. నీ కృపను, విశ్వసనీయతను చూచి నీ పవిత్రమందిరము వైపు మరలి, శిరమువంచి నీకు వందనములు అర్పింతును. నీ నామము, నీ ఆజ్ఞలును అన్నిటికంటెను ముఖ్యమైనవి.

**సం : ఓ ప్రభూ! నేను మొరపెట్టగా నీవు నా వేడికోలును ఆలించితివి.**

**పా :** నేను మొరపెట్టగా నీవు నా వేడికోలును ఆలించితివి. నీ శక్తితో నన్ను బలాఢ్యుని చేసితివి. ప్రభూ! లోకములోని రాజులెల్ల నీకు వందనములు అర్పింతురు. వారు నీవు సెలవిచ్చిన మాటలను వినియున్నారు.

**సం : ఓ ప్రభూ! నేను మొరపెట్టగా నీవు నా వేడికోలును ఆలించితివి.**

**పా :** వారు నీ కార్యములను,నీ మహామహిమను కొనియాడుదురు. మహోన్నత స్థానమునుండియు నీవు దీనులను గమనింతువు. దూరమునుండియు గర్వాత్ములను పరికింతువు.

**సం : ఓ ప్రభూ! నేను మొరపెట్టగా నీవు నా వేడికోలును ఆలించితివి.**

**పా :** నేను కష్టములలో చిక్కుకొనినపుడు నీవు నన్ను కాచి కాపాడుదువు. ఆగ్రహపూరితులైన నా విరోధులను ఎదిరించి నీ బలముతో నన్ను రక్షింతువు. నీవు ప్రమాణము చేసినదెల్ల చేసితీరుదువు. నీ కృప శాశ్వతమైనది. నీవు చేపట్టిన పనిని సంపూర్ణము చేయుము.

**సం : ఓ ప్రభూ! నేను మొరపెట్టగా నీవు నా వేడికోలును ఆలించితివి.**

**పా :** తండ్రికిని, కుమారునికి, పరిశుద్ధాత్మకును మహిమ కలుగునుగాక !

**సం : ఆదిలోనున్నట్లు ఇప్పుడును, ఎల్లప్పుడును, సదాకాలము కలుగునుగాక ! ఆమెన్.**

**సువార్త పాఠ్యభాగము : లూకా 10 : 25-37** *(ఆదుకొనువాడే ఆప్తుడు)*

**పా :** "అంతట ఒక ధర్మశాస్త్ర బోధకుడు లేచి, "బోధకుడా, నిత్యజీవనము పొందుటకు నేనేమి చేయవలెను ? ...........

**స్తుతిగీతము** *(ఏదైనా ఒక గీతం పాడవచ్చును)*

## ప్రసంగము / సందేశము

*(తదుపరి కొద్ది నిమిషములపాటు మౌనం)*

**పత్రిక పాఠ్యాంశము: 1 కొరింతి 13 ప్రేరణము** *(ప్రేమ ధృవీకరణపత్రము)*

*(ఉత్తర ప్రత్యుత్తరముగా చదువవలెను. సభికులలో సగం మంది పాఠ్యాంశమందలి మొదటి భాగము చదువగా, మిగిలిన సగము మంది రెండవ భాగము చదువవలెను)*

**I.** మానవభాషలను, దేవదూతల భాషలను కూడ నేను మ్లాడగలిగినను నాకు ప్రేమలేనిచో నా వాక్కు మ్రోగెడి కంచుతోను, గణగణలాడెడి తాళముతోను సమానము.

**II.** నేను ప్రవచింపగలిగినను, నిగూఢ రహస్యములను అర్థము చేసికొనగలిగినను, సమస్తజ్ఞానము కలవాడనైనను, పర్వతములను కూడ పెకలింపగల గొప్ప విశ్వాసమును కలిగివున్ననను, ప్రేమలేని వాడనైనచో వ్యర్థుడనే.

**I.** నాకున్న సమస్తమును నేను త్యాగము చేసినను, దహనార్థము నా శరీరమునే త్యజించినను, ప్రేమలేనివాడనైనచో, అది నాకు నిరుపయోగము.

**II.** ప్రేమ సహనముకలది, దయకలది, అసూయ కాని, డంబముకాని, గర్వముకాని ప్రేమకు లేవు. అమర్యాదకాని, స్వార్థపరత్వము కాని, కోపస్వభావముగాని ప్రేమకు ఉండవు. ప్రేమ దోషములను లెక్కింపదు.

**I.** ప్రేమ కీడునందు ఆనందింపదు, సత్యమునందే అది ఆనందించును.ప్రేమ సమస్తమును భరించును, సమస్తమును విశ్వసించును, సమస్తమును ఆశించును, సమస్తమును సహించును.

II. ప్రేమ శాశ్వతమైనది. ప్రవచనములు నిరర్థకములు. భాషలు నిలిచిపోవును. జ్ఞానము గతించును.

సం : విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ అను ఈ మూడును నిలిచి ఉండును. వీనిలో శ్రేష్ఠమైనది ప్రేమ.

**స్తుతిగీతము** *(ఏదైనా ఒక గీతం పాడవచ్చును)*

*(ఈ సమయమును కానుకలు స్వీకరించుటకు కూడా వినియోగించుకొనవచ్చును).*

**విశ్వాస ప్రమాణము :** నీసెయా విశ్వాస ప్రమాణము

ఒకే సర్వేశ్వరుని విశ్వసించుచున్నాను. అతడు పరలోకమును, భూలోకమును, కనుపించు, కనుపించని సమస్త వస్తువులను సృష్టించిన సర్వశక్తి గల పిత. సర్వేశ్వరుని జనితైక పుత్రుడును, ఒకే ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించుచున్నాను. ఇతడు యుగయుగములకు పూర్వమే పితనుండి జన్మించెను.దేవునినుండి దేవునిగాను, జ్యోతినుండి జ్యోతిగాను, నిజదేవుని నుండి నిజదేవునిగాను జన్మించెను. జన్మించినవాడు, సృష్టింపబడినవాడు కాదు. పితతో ఏకస్వభావము కలవాడు. ఇతని ద్వారా సమస్తము సృష్టింపబడెను. మానవులమగు మన కొరకు, మన రక్షణము కొరకును, పరలోకము నుండి దిగి వచ్చెను. *(ఈ క్రింది వాక్యమును శిరము వంచి చెప్పుదురు).* పవిత్రాత్మ ప్రభావము వలన కన్యమరియమ్మ ద్వారా, శరీరము ధరించి మానవుడాయెను. మన కొరకు పోంస్యు పిలాతుని క్రింద, సిలువ మీద కొట్టబడి, మరణము పొంది సమాధిచేయబడెను. పవిత్ర గ్రంథములో ఉన్నట్లు, మూడవ రోజున మరల జీవముతో లేచెను. పరలోకమునకు ఆరోహణమై పిత కుడి ప్రక్కన కూర్చొనియున్నాడు. జీవితులకును మృతులకును, తీర్పు చెప్పుటకు అతడు మరల మహిమతో వేంచేయును. అతని రాజ్యమునకు అంతమే వుండదు. పితపుత్రులనుండి బయలుదేరెడు ప్రభువును, జీవనదాతయునైన పవిత్రాత్మను విశ్వసించుచున్నాను. ఇతడు పిత పుత్రులతో పాటు ఆరాధన మహిమలను పొందుచున్నాడు. ప్రవక్తలద్వారా అతడు బోధించియున్నాడు. ఏక, పవిత్ర, కథోలిక, అపోస్తోలిక శ్రీసభను విశ్వసించుచున్నాను. పాప విమోచనమునొసగు ఒకే జ్ఞానస్నానమును అంగీకరించు చున్నాను. మృతుల ఉత్తానమును, రానున్న పరలోక జీవితమును నిరీక్షించుచున్నాను. ఆమెన్.

## విశ్వాసుల విన్నప ప్రార్థనలు

నా : "దేవుని ప్రేమింపుడు మరియు మీవలె మీ పొరుగువారిని ప్రేమింపుడు" అను దైవ పిలుపునకనుగుణముగా జీవింప మనము పిలువబడితిమి.

పా : దేవుని ప్రేమలో వసించుటకును మనవలె మన పొరుగువారిని ప్రేమింపగలగు కృపనొంద మనము హృదయపూర్వకముగా అభిలషింతము.

అవధులులేని ప్రేమగల దేవా, మీ మితిలేని కరుణను సర్వమానవాళి గ్రహింపవలెనని మా ప్రార్ధన మీ అనంతమైన ప్రేమతో మమ్మును నింప మీరు ఆశించుచున్నారని మేము విశ్వసించుచున్నాము.

**సం : మీ ప్రేమతో మమ్ము నింపండి! మీయందు మమ్ము ఐక్యముగానుంచండి.**

పా : తనను అనుసరించు వారందరి ఐక్యత కొరకు ప్రార్థించిన యేసు ప్రార్ధనలతో మా ప్రార్ధనలను జోడించుచున్నాము.

మమ్ము ఆలకించు దేవా, మేము మీ మహామహిమ కొరకు సర్వమానవాళికి రక్షణసువార్తను ప్రకటించుటకు కలసి పనిచేయునట్లు మిమ్ము ప్రార్థించుచున్నాము.

**సం : మీ ప్రేమతో మమ్ము నింపండి! మీయందు మమ్ము ఐక్యముగానుంచండి.**

పా : మా ఈ లోకములో నెలకొన్న విభజనలు మరియు గందరగోళములను బట్టి మా గుండెలు బ్రద్దలగుచున్నవి.

మమ్మును స్వస్థపరచు దేవా, కాపరిలేని గొర్రెల వలె చెదరియున్న మమ్ము ఒకే మందగా చేర్చమని వేడుకొనుచున్నాము. మీ ఆత్మ ద్వారా మమ్ము ఉత్తేజపరిచి లోకమునకు వెలుగుగాను మరియు భూమికి ఉప్పుగాను ఉండునట్లు మరల ఇద్దరిద్దరినిగా మమ్మును పంపుము.

**సం : మీ ప్రేమతో మమ్ము నింపండి! మీయందు మమ్ము ఐక్యముగానుంచండి.**

పా : ఉగ్రవాదము మరియు మారణకాండ మా ప్రపంచమున మానని గాయములైనవి. లక్షలాది మందికి భద్రతకరవై బలవంతముగా శరణార్థులై తమ స్వస్థానములను వీడుచున్నారు.

స్వాగతించే దేవా, పరదేశులను అక్కున చేర్చుకోవడము, వారి గాయాలకు కట్లు కట్టడము మరియు వారితో సంఘీభావనగా నిలబడే కృపను మాకు అనుగ్రహించండి. మీరు మాపట్ల చేయు విధమున మేము మా సోదర సోదరీమణుల పట్ల ఎల్లవేళలా దయ మరియు కరుణాపూరితులముగా నుండునటుల మా సంకల్పాన్ని బలపరచండి.

**సం : మీ ప్రేమతో మమ్ము నింపండి! మీయందు మమ్ము ఐక్యముగానుంచండి.**

పా : మేము మా బలహీనత మరియు భయముల వలన తరచు మా సహాయము అవసరమైన వారి నుండి తప్పుకొని మరొక ప్రక్కకు తొలగిపోవుచున్నామని మాకు తెలియును.

శక్తిగల దేవా, మాలో దాతృత్వము లేకున్ననూ, మేము మిమ్ము అధికముగా ప్రేమింప గలుగుటకు మరియు మా వలె మా పొరుగువారిని ప్రేమింపగలుగునట్లు మీ ప్రేమ యొక్క లోతులను అనుభవింప మా హృదయములను తెరవండి.

**సం : మీ ప్రేమతో మమ్ము నింపండి! మీయందు మమ్ము ఐక్యముగానుంచండి.**

## ప్రభువు ప్రార్థన

నా : ఒకే దేవుని బిడ్డలముగా యేసు మనకు నేర్పిన విధమున ప్రార్థింతుము.

**సం : పరలోకమందు ........................**

## ముగింపు ప్రార్థన

**సం : అందరు ఒక్కరుగా ఐక్యమైఉండునట్లు ప్రార్థించిన యేసుప్రభూ, మీ చిత్తానుసారము, మీ ఏర్పాటు ననుసరించి క్రైస్తవులందరి ఐక్యత కొరకు మేము మిమ్ము ప్రార్థించుచున్నాము. విభజన వలన కలిగిన శ్రమలను అనుభవించుటకు, మా పాపమును మేము కనుగొనుటకు మరియు అత్యధికమైన నిరీక్షణ కలిగియుండుటకు మీ పరిశుద్ధాత్మ మమ్ము బలపరుచునుగాక! ఆమెన్.**

## వీడ్కోలు పలుకులు

*(నాయకుడు ముగింపు మాటలు పలుకుచుండగా వెలుగుచున్న దీప ప్రమిద సభికుల ముందుకు తేబడి పైకెత్తబడును).*

**నా :** జీవపు వెలుగునొంది, తేజోవంతులమై క్రీస్తునందు ఐక్యమై, మరియు పవిత్రాత్మచే జీవము నింపుకొని దేవుని ప్రేమింప మనవలె మన పొరుగువారిని ప్రేమింప సమాయత్తమై ముందుకు నడచెదము.

**సం : ఐక్యతతో మనము చేయగల సమస్తం ఇకమీదట మనం చేయుదము. ఆమెన్.**

## ముగింపు గీతం

# అష్టదిన ప్రార్థనాంశాలు

## మొదటి రోజు

*ఒక ధర్మశాస్త్ర బోధకుడు యేసును పరీక్షింప లేచి, "బోధకుడా, నిత్యజీవనము పొందుటకు నేను ఏమి చేయవలయును?" అని ప్రశ్నించెను.* (లూకా 10:25)

**ప్రభువా, మా జీవితము మీ వైపు మరలియుండ మాకు సహాయము చేయండి.**

**అనుబంధ పాఠ్యభాగములు :** రోమీయులకు 14:8-9; కీర్తన 103 : 13-18.

## రెండవ రోజు

*" నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ మనస్సుతోను ప్రేమింపుము. నిన్ను నీవు ప్రేమించుకొనునట్లే నీ పొరుగువాని ప్రేమింపుము" అని ధర్మశాస్త్ర బోధకుడు జవాబిచ్చెను.* (లూకా 10:27)

**ప్రభువా, మిమ్మును ప్రేమించుటకు, నా సమస్తముతో నన్ను నేను మరియు పొరుగు వానిని ప్రేమించుటకు నాకు సహాయము చేయండి.**

**అనుబంధ పాఠ్యభాగములు :** ద్వి.కా. 10:12-13; కీర్తన 133.

## మూడవ రోజు

*" నా పొరుగువాడు ఎవడు?"* (లూకా 10:29).

**ప్రభువా, మేము అలక్ష్యము చేయువారి కొరకు మా హృదయములను తెరవండి.**

**అనుబంధ పాఠ్యభాగములు :** రోమీయులకు 13:8-10; కీర్తన 119 : 57-63.

## నాలుగవ రోజు

*"అతడు వానిని చూచియు, తప్పుకొని పోయెను"* (లూకా 10:31).

**అవసరములోనున్న వారి నుండి మనము ఏనాడును తప్పుకొని పోకుందుముగాక.**

**అనుబంధ పాఠ్యభాగములు :** యెషయ 58 :6-9ఎ; కీర్తన 34:15-22.

## ఐదవ రోజు

*"వాని దగ్గరకు వెళ్ళి గాయములకు తైలము, ద్రాక్షరసము పోసి కట్టుకట్టెను."*
(లూకా 10:34)

**ప్రభువా, గాయపడిన వారికి ఆశాజనకులుగా మేము ఉందునటుల మాకు సహాయపడండి.**

**అనుబంధ పాఠ్యభాగములు:** యోవేలు 2:23-27; కీర్తన 104 : 14-15, 27-30.

## ఆరవ రోజు

*"పిమ్మట వానిని తన వాహనముపై కూర్చుండబెట్టి, ఒక సత్రమునకు తీసికొనిపోయి పరామర్శించెను"* (లూకా 10:34).

